# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 81 పేజీలు - 6 గురువారం 13 ఫిబ్రవరి 2025


## నార్సింగ్ డిఐ శ్రీనివాస్‌పై చర్యలు

### - ఐజి కార్యాలయానికి అటాచ్డ్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి12:** నార్సింగ్ డిఐ (డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్) శ్రీనివాస్‌ను సైబరాబాద్ సీపీ ఐజి కార్యాలయానికి అటాచ్ చేశారు. లావణ్యతో తరచూ వాట్సాప్‌లో వీడియో కాల్స్ మాట్లాడుతూ శ్రీనివాస్ పరిచయం పెంచుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరి ఆడియో కాల్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీస్ ఉన్నతాధికారులు విచారణ జరిపారు. విచారణలో డిఐ శ్రీనివాస్ లావణ్యతో మాట్లాడింది నిజమే అని తేలడంతో అతనిని ఐజి ఆఫీసుకు అటాచ్ చేశారు.. లావణ్య నటుడు రాజ్ తరుణ్‌పై ఫిర్యాదు చేసినప్పటి నుంచి శ్రీనివాస్‌తో ఆమె పరిచయం పెరిగింది. తరచూ ఇద్దరూ ఫోన్లో వీడియో కాల్స్.. ఆడియో కాల్స్ మాట్లాడుతున్నారు. అవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో సైబరాబాద్ సీపీ శ్రీనివాస్‌పై ఈ మేరకు చర్యలు తీసుకున్నారు.



## ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు
# మోడీ నివాళి

● మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయానికి ప్రారంభం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 12:** ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు వివరాలు 2లో



● న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు
● రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు
● అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
● మిగిలిన వారి కోసం మరోమారు కులగణన

## స్థానిక ఎన్నికలు
# మరింత ఆలస్యం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి12:** తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత కానరావడం లేదు. ఓ వైపు సమీక్షలు చేస్తుంటే..మరోవైపు మళ్లీ కులగణకు అవకాశం ఇవ్వండతో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో ఆసల్యం తప్పదన్న భావన కూడా ఉంది. ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని భావించారు. కానీ, స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వివరాలు 2లో

## సోమరులను తయారు చేస్తున్న
# ఉచిత పథకాలు

● కష్టపడకుండానే డబ్బులు వస్తే..పనిచేస్తారా
● రాజకీయ పార్టీల ఉచిత హామీలపై సుప్రీం వ్యాఖ్యలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 12:** ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. 'ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ..



వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా వివరాలు 2లో

## కోళ్ల బర్డ్‌ఫ్లూపై అధికారుల అలర్టు



## నోటాను కల్పిత అభ్యర్థిగా
# ప్రతిపాదించిన ఇసి

- తీవ్రంగా వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు
- ఏకగ్రీవాల పేరుతో దందాలను అరికట్టాలన్న ఇసి
- రాజకీయ పార్టీలతో భేటీఓ కుదరని ఏకాభిప్రాయం




## ఆందోళన బాటలో
# ఆటో డ్రైవర్లు

- ఇచ్చిన హామీల అమలుకు డిమాండ్



**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 12:** ఆటో డ్రైవర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ.. తెలంగాణ ఆటో డ్రైవర్స్ ఐకాస ఆందోళనకు సిద్ధమవుతోంది. ఈనెల 15న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనల కార్యక్రమాలతో పాటు 24న అన్ని రాజకీయ పార్టీలతో రాష్ట్ర స్థాయి సమావేశాలు ఏర్పాటు చేస్తామని ఐకాస కన్వీనర్ వెంకటేశం తెలిపారు. ఎన్నికల్లో ఆటో డ్రైవర్లకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వివరాలు 2లో

## శాస్త్రీయంగానే
# తెలంగాణ కులగణన

- సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం
- 16నుంచి 28 వరకు ఎన్యూమరేటర్లకు సమాచారాం ఇవ్వాలి
- 42శాతం బిసి రిజర్వేషన్ కోసం కేబినేట్ తీర్మానం
- చట్టబద్దత కోసం కులగణన బిల్లు కేంద్రానికి పంపుతాం
- మీడియాకు వివరించిన డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 12:** తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ కారణాల వల్ల కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈనెల 16 నుంచి 28 వరకు సర్వే సిబ్బందికి వివరాలు అందజేయాలని సూచించారు. రాష్ట్ర జనాభా లెక్కల్లోకి వచ్చే విధంగా అందరూ చూసుకోవాలని కోరారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 'బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై మార్చి మొదటి వారంలో కేబినెట్ తీర్మానం చేయనుంది. శాసనసభలో వివరాలు 2లో



## ఇంత వరకు హెూంగార్డులకు జీతాలు
# ఇవ్వకపోడం సిగ్గుచేటు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 12:** చిన్నజీతాలతో జీవితాలు నెట్టుకొచ్చే వారికి 12 రోజులు గడుస్తున్నా జీతాలు ఇవ్వకపోవడం దారుణమని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 16వేలకు పైగా ఉన్న హెూంగార్డులకు 12 రోజులు గడస్తున్నా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని అన్నారు. చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హెూంగార్డులు చేతిలో చిల్లిగవ్వలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు, వివరాలు 2లో

## సేవాలాల్ జయంతి ఉత్సవాలకు
# సిఎంకు ఆహ్వానం

**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 12:** ఈ నెల 15 న మహావీర్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించనున్నారు. ఏటా ప్రభుత్వం అధికారికంగా దీనిని నిర్వహిస్తోంది. ఉత్సవాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి సీతక్క, గిరిజన సంఘాల ముఖ్య నాయకులు కలిశారు. ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా ఆహ్వానం అందించారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.



## జీహెచ్ఎంసీ కార్మికుల సేవలను ప్రభుత్వం గుర్తించింది : కోదండరామ్



## ప్రారంభమైన
# మినీ మేడారం

- తరలివస్తున్న వేలాదిమంది భక్తులు
- తగిన ఏర్పాటు చేసిన అధికారులు



**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 12:** ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా మేడారం సమ్మక్క-సారలమ్మల జాతర పేరు కాంచింది. ఈ క్రమంలోనే నేటి నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం అయ్యింది. బుధవారం నుంచి 15వ తేదీ వరకు జాతర జరగనుంది. సాధారణంగా ప్రతి రెండేళ్లకు ఒకసారి మేడారం మహా జాతర జరుగుతుంది. మధ్యలో వివరాలు 2లో

## ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి

(మొదటి పేజీ తరువాయి)

శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షయల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.

## సోమరులను తయారు చేస్తున్న ఉచిత పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా..?ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు' అని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్రప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని.. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈసందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.

## ఆందోళన బాటలో ఆటో డ్రైవర్లు

(మొదటి పేజీ తరువాయి)

విస్మరించిందన్నారు. సమస్యలపై సమ్మెకు పిలుపునిస్తే.. ఇంటికి పిలిపించి చర్చించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నాలుగు నెలలు గడుస్తున్నా పట్టించుకోక పోవడం దారుణ మన్నారు. ఆటో కార్మికులకు నెలకు రూ.12వేలు ఇస్తామని ఇప్పటికీ ఆ పథకం అమలు చేయలేదన్నారు. మరో వైపు మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారన్నారు. బ్జడెట్ సమయంలో ఆటో కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.10వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## స్థానిక సంస్థలకు రేవంత్ కసరత్తు

### - సీనియర్లకు ప్రాధాన్యం... వీహెచ్‌కు కీలక పదవి..?

**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 12:** సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి ఉన్న సీనియర్లకు గౌరవం ఇస్తూనే తగిన పదవులు కట్టబెట్టేందుకు కసరత్తు చేస్తున్నారు. అందున స్థానిక సంస్థల ఎన్నికలు కూడా సమీపిస్తున్నందున సీనియర్లతో కలిసి ప్రయాణం చేసేందుకు సిద్ధమవుతున్నారు. అందుకే మంత్రివర్గ విస్తరణ.. నామినేటెడ్ పోస్టుల పైన కాంగ్రెస్ అధి నాయకత్వం ఆచి తూచి వ్యవహరిస్తోంది. ఈ నెలాఖరులో తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యత పైన రాహుల్ గాంధీ ఇప్పటికే సీఎం రేవంత్‌కు స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా వీహెచ్ కు కీలక పదవి ప్రకటనకు ముఖ్యమంత్రి సిద్ధం అవుతున్నట్లు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తయింది. పార్టీ సీనియర్లు ఇంకా కొందరికి ప్రాధాన్యత దక్కటం లేదు. ఈ అంశం పైన ఢిల్లీకి లేఖలు వెళ్లాయి. దీంతో, రాహుల్‌గాంధీ పార్టీ సీనియర్లకు తగిన గుర్తింపు ఇవ్వాలని రేవంత్ కు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా వారికి పదవుల పైన రేవంత్ కసరత్తు చేస్తున్నారు. పార్టీ సీనియర్ నేత వీహెచ్ కు కీలక పదవి దక్కే అవకాశం కనిపిస్తోంది. వీహెచ్ పార్టీ అధికారంలోకి వచ్చిన రాజ్యసభ సీటు ఆశించారు. అవకాశం వస్తే ఖమ్మం నుంచి పార్లమెంట్ కు పోటీ చేయాలని భావించారు. కానీ, సామాజిక - క్షేత్ర స్థాయి పరిస్థితుల్లో ఆయనకు అవకాశం దక్కలేదు. ఇప్పుడు వీహెచ్ కు కొత్త పదవి పైన కసరత్తు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. శాసనమండలి ఛైర్మన్ పదవి వీహెచ్ కు ఇవ్వటం పైన ప్రతిపాదన తెర మీదకు వచ్చింది. రెండు నెలల్లో ఖాళీ కానున్న ఎమ్మెల్యే కోటా నుంచి వీహెచ్ ను ఎమ్మెల్సీగా ఎంపిక చేయనున్నారు. గతంలోనే వీహెచ్ కు బీసీ కమిషన్ ఛైర్మన్ గా నియమించాలని రేవంత్ భావించారు. అందుకు వీహెచ్ అంగీకరించలేదు. దీంతో, నిరంజన్ కు ఆ పదవి ఖాయమైంది. ఇప్పుడు అసెంబ్లీ స్పీకర్ గా ఎస్సీ వర్గానికి చెందిన ప్రసాద్ కుమార్ ఉన్నారు. మండలి ఛైర్మన్ గా వీహెచ్ కు ఇవ్వాలనేది తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఈ అంశం పైన ఢిల్లీ స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. శాసనమండలి ఛైర్మన్ పదవితో పాటుగా వీహెచ్‌కు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం జాతీయ ఛైర్మన్ గా నియమించే అంశం పైన చర్చ జరుగుతోంది. తెలంగాణలో కుల గణన తరువాత కాంగ్రెస్ పార్టీ నేతలు బీసీలకు ప్రాధాన్యత ఇచ్చేలా నిర్ణయాల పైన కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా పార్టీకి తొలి నుంచి అంకిత భావంతో పని చేస్తున్న బీసీ నేతలకు పదవులు ఇవ్వాలని తాజాగా ఢిల్లీ లో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వీహెచ్ తో పాటుగా పార్టీలో పలు కీలక పదవులను బీసీ నేతలకు ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది. పీసీసీ చీఫ్ పదవి సైతం బీసీ వర్గానికి కేటాయించిన అధినాయకత్వం.. త్వరలోనే కీలక నిర్ణయాలు ప్రకటించేందుకు సిద్ధం అవుతోంది.

# స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం అంటే3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం అంటే 16లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. అయితే ఈ లెక్కల ఆధారంగానే పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను వెంట వెంటనే నిర్వహించనుందని సమాచారం. ఎన్నికలకు సన్నద్ధతపై ఇటు ప్రభుత్వం, అటు ఎన్నికల కమిషన్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాను సైతం ఈసీ ఇటీవలే ప్రకటించింది. ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్స్ పెట్టే అవకాశం ఉంది. తాజాగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పంచాయతీ ఎన్నికలపై సీఎస్ శాంతి కుమారి, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన వెంటనే షెడ్యూల్ రిలీజయ్యే అవకాశం ఉంది. 42శాతం సీట్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో పాత పద్ధతినే అమలు చేస్తారని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు యాభైశాతం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. అంతకన్నా ఎక్కువ సీట్లు కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉభయ సభలను సమావేశపర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఈ తరుణంలో అది సాధ్యం కాదని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఒక అడుగు ముందుకు వేసింది. తమ పార్టీ 42శాతం సీట్లను బీసీలకు కేటాయిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ ఇటీవలే రైతు భరోసా మొత్తాన్ని కర్షకుల ఖాతాల్లో జమ చేసింది. బీసీ కులగణన చేపట్టి 56 శాతం వెనుకబడిన వర్గాల వారున్నారని తేల్చింది. వారికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులున్న దృష్ట్యా పార్టీగా ప్రకటిస్తామని వివరించింది. ముందుగా పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఏక గ్రీవాలు అధికంగా చేయడం ద్వారా మెజార్టీ పంచాయతీలను హస్తగతం చేసుకోవాలని భావించింది.ఈసీ నోటా అంశాన్ని తెరమీదకు తేవడంతో కొంత ఇబ్బంది పడ్డ కాంగ్రెస్.. ఇవాళ నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ లో ఒకే అభ్యర్థి బరిలో ఉంటే నోటాతో పోటీ పెట్టే అంశాన్ని వ్యతిరేకించింది. గెలిచిన సర్పంచులు.. అభివృద్ధి కోసం తమ పార్టీలో చేరుతారని భావిస్తోంది. వారిని చేర్చుకొని వాళ్ల అండతో ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమయ్యే అవకాశ ఉంది. ఇలా చేయడం ద్వారా మెజార్టీ మండలాల్లో పాగా వేయొచ్చన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం బీసీలకు కొంచం తక్కువ 23 శాతం సీట్లను కేటాయించనుంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు 28శాతం స్థానాలను కేటాయించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై న్యాయ సమీక్ష జరిగిన తర్వాత ఎలాంటి ఆటంకాలు రావని నిర్ధారించుకున్న మీదటే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

## నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రతిపాదించిన ఇసి

- తీవ్రంగా వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు
- ఏకగ్రీవాల పేరుతో దందాలను అరికట్టాలన్న ఇసి
- రాజకీయ పార్టీలతో భేటీఓ కుదరని ఏకాభిప్రాయం




**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 12:** స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను కల్పిత అభ్యర్థిగా పెట్టాలా వద్ద అనే అంశం రాజకీయ పార్టీల్లో మిశ్రమ స్పందన వ్యక్తం అయింది. కాంగ్రెస్ పార్టీ ఈ పద్ధతిని వ్యతిరేకించగా బిఆర్ఎస్ పార్టీ స్వాగతించింది. బీజేపీ మాత్రం రాష్ట్ర ఎన్నికల సంఘంకి ఆ అధికారం లేదని.. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పింది. సిపిఎం నోటా ఉండాలని.. కానీ అభ్యర్థిగా గుర్తించోద్దని స్పష్టం చేసింది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం భేటీ అయింది. ట్రయల్ ప్రాతిపదికన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నోటా ను కూడా ఒక కల్పిత అభ్యర్థిగా పెట్టాల వద్దా అనే అంశం రాజకీయ పార్టీ ల అభిప్రాయం తీసుకుంది. రాజకీయ పార్టీ ల ముందు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రతిపాదనలు పెట్టింది. ఎన్నికల ఫలితాలను ప్రకటించేటప్పుడు నోటాను 'కల్పిత ఎన్నికల అభ్యర్థి'గా పరిగణించడం, పోటీ చేస్తున్న అభ్యర్థి , 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా అత్యధిక సంఖ్యలో సమాన ఓట్లను పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించడం. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ వ్యక్తిగతంగా 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా కంటే తక్కువ ఓట్లు పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎవరూ ఎన్నికైనట్లు ప్రకటించబడరు. ఎవరు ఎన్నిక కానట్లు అయితే, ఆ స్థానానికి తిరిగి ఎన్నిక నిర్వహించబడుతుంది. నోటా కంటే తక్కువ ఓట్లు పొందిన పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు కారు? తిరిగి ఎన్నికలో, నోటాకు మళ్లీ అత్యధిక ఓట్లు వస్తే, తదుపరి ఎన్నికలు నిర్వహించబడవు, అత్యధిక ఓట్లు ఉన్న పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించబడుతుంది. ఈ ప్రతిపాదనలు పై రాజకీయ పార్టీలు భిన్న అభిప్రాయాలను వెలిబుచ్చాయి. కాంగ్రెస్ పార్టీ కల్పిత అభ్యర్థిగా పరిగణించడాన్ని వ్యతిరేకించింది? నోటా ఎక్కువ ఓట్లు వచ్చి ఎన్నికలు మళ్ళీ నిర్వహించాలని అంటే అటు ప్రభుత్వానికి, ఇటు అభ్యర్థులకు ఖర్చు పెరుగుతుందని ఆ పార్టీ నేతలు అన్నారు. ఏకగ్రీవానికి బెదిరింపులు, బలప్రదర్శన చేసే అవకాశం ఉందనీ ఆ పార్టీ పేర్కొంది. సుప్రీంకోర్టు లో కేసు ఉందని మా అభిప్రాయం ఇప్పుడే చెప్పలేమని బీజేపీ అంది. స్టేట్ ఎలక్షన్ కమిషన్ కు ఈ విషయంపై నిర్ణ యం తీసుకునే అవకాశం లేదనీ పంచాయతీ ఎన్నికలు ఎలా నిర్వహించాలనే నిర్ణయం తీసుకో వాల్సింది ప్రభుత్వం అని స్పష్టం చేసింది. నోటా తో ఎన్నిక ఉండాలని సుప్రీంకోర్టు ఇప్పటికే చెప్పింది. నోట ఉండాలని అయితే అభ్యర్థి కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తె రీ ఎలక్షన్ కరెక్ట్ కాదనీ సిపిఎం చెప్పింది?.తమ అభిప్రాయాన్ని రెండు రోజుల్లో చెప్తామని టిటిడిపి చెప్పగా సింగల్ కాండిడేట్ ఉన్నా నోటా ఉండాలన్న జనసేన పార్టీ.. చెప్పింది. రాష్ట్రంలో సర్పంచ్ పదవుల వేలంను అరికట్టడానికి కల్పి త అభ్యర్థి నిర్ణయం అని రాష్ట్ర ఎన్నికల సంఘం అంటుంది. మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలు కల్పిత అభ్యర్థి విధానంను అవలంభిస్తున్నాయని ఎన్నికల సంఘం రాజకీయ పార్టీ ల ముందు పెట్టింది.

## ప్రారంభమైన మినీ మేడారం

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే ఏడాది మాత్రం మినీ జాతరను నిర్వహిస్తారు. బుధవారం మండమెలిగే పండుగతో మినీ జాతరను ప్రారంభించారు. ఇక గురువారం నాడు మండమెలిగే పూజలు.. శుక్రవారం నాడు భక్తుల మొక్కుల చెల్లింపు.. శనివారం నాడు చిన్నజాతర నిర్వహిస్తారు. జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. మినీ జాతరకు 20 లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు జాతర నేపథ్యంలో వనదేవతలు సమ్మక్క-సారలమ్మల దర్శనం కోసం భక్తులు ఇప్పటికే భారీగా తరలివచ్చారు. దీంతో మేడారం పరిసర ప్రాంతాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. మినీ జాతర కోసం ప్రభుత్వం రూ.5.30 కోట్లు కేటాయించింది. నాలుగు రోజుల పాటు జరగనున్న జాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసులతో పాటు పలు శాఖల అధికారులు, వెయ్యి మందికి పైగా సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు.

## జీహెచ్‌ఎంసీ కార్మికుల సేవలను ప్రభుత్వం గుర్తించింది : కోదండరామ్



**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 12:** జీహెచ్‌ఎంసీ కార్మికులు చేస్తున్న సేవలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తుందని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ జనసమితి మద్దతు ఇచ్చిన ఐఎన్‌టీయూసీ అనుబంధ మునిసిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో జరిగిన జీహెచ్‌ఎంసీ ఉద్యోగులు, కార్మికుల సమావేశంలో ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి, కనీస వేతనాల బోర్డు ఛైర్మన్ జనక్‌ప్రసాద్, సత్యజిత్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అదిల్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి ఏవీఎస్ గాంధీ, అదనపు ప్రధాన కార్యదర్శి శివకుమార్, టీజేఏసీ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లా డుతూ ఐఎన్‌టీయూసీ, జీహెచ్‌ఎంసీ కార్మిక యూనియన్ నాయకులతో కలిసి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చిస్తానన్నారు. ఈ సందర్భంగా హయత్‌నగర్, ఎల్‌బీనగర్, సరూర్‌నగర్ సర్కిళ్లకు చెందిన పలువురు ఉద్యోగులు, కార్మికులు సంజీవరెడ్డి సమక్షంలో ఐఎన్‌టీయూసీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జోనల్ ప్రెసిడెంట్ శివకుమార్, కార్యదర్శి శరణ్‌జిత్‌సింగ్, నాయకులు శివరాజ్, మహేష్, నరసింహ,

## కోళ్ల బర్డ్‌ఫ్లూపై అధికారుల అలర్టు

- చికెన్ తక్కువగా తినాలని సూచనలు
- ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే వాహనాల తనిఖీలు



**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 12:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోళ్ళకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి మరణిస్తుండటంతో తెలంగాణ అధికారులు అలెర్ట్ అయ్యారు. తెలంగాణా ప్రజలు చికెన్ తక్కువగా తినాలని, అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అయితే తెలంగాణాలో బర్డ్ ఫ్లూ లేదని, ఒక్క కేసు కూడా నమోదు కాలేదని అధికారులు సైతం చెప్తున్నారు. అయినప్పటికీ పలు జాగ్రత్తలు తీసుకుంటున్న తెలంగాణా ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఆంధ్ర నుండి తెలంగాణకు వచ్చే సరిహద్దుల్లో తనిఖీలు పెంచింది. కోదాడ మండలం రామాపురం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ కొనసాగుతుంది. ఈ నెల 7తారీకు నుండి రాష్ట్ర బార్డర్ చెక్ పోస్టుల వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి బర్డ్ ఫ్లూ లేకపోయినప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వ్యాధి వ్యాప్తించకుండ చర్యలు తీసుకుంటున్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులు కోళ్ళ ఫారాలను సందర్శించి రైతులకు సూచనలు చేస్తున్నారు. దాణా తెచ్చే వాహనాలు సైతం శానిటైజ్ చేసి కోళ్ళ ఫారాలకు అనుమతించాలని, శానిటైజ్ చెయ్యకుంటే ఇబ్బంది వస్తుందని అంటున్నారు.ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి వెల్లడించారు. ఇప్పటివరకు అందిన వివరాల ప్రకారం ఇతర కారణాలతో కోళ్లు మరణించినట్టు ఆయన పేర్కొన్నారు. చికెన్ తినొచ్చా? అధికారులు చెప్తుందిదే తెలంగాణ రాష్ట్రంలో చికెన్ తినడం వల్ల ఎటువంటి ఇబ్బంది లేదని ఆయన తెలిపారు. సోషల్ మీడియాలో చికెన్ తినకూడదని తప్పుడు ప్రచారం జరుగుతుందని, ఆ ప్రచారాన్ని నమ్మవద్దని వెల్లడించారు.వరంగల్, ఖమ్మం జిల్లాలో కోళ్ల మృతి పైన రక్త నమూనాలను ల్యాబ్ కు పంపించామని, అవి ఇతర కారణాలతో మృతి చెందినట్లు తేలిందని ఆయన అన్నారు బర్డ్ ఫ్లూ పై పౌల్ట్రీ రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు.

## శాస్త్రీయంగానే తెలంగాణ కులగణన

(మొదటి పేజీ తరువాయి)

బిల్లు ఆమోదం చేసి చట్టబద్ధం చేయాలని నిర్ణయించాం. కులగణన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో ఆమోదానికి కృషి చేస్తాం. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకులను కలుస్తాం. దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తాం. రిజర్వేషన్లపై రాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పి కొడతాం. రాజకీయ లబ్ధి పక్కన పెట్టి మద్దతు పలకాలని కోరుతున్నాం' అని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే పై అసెంబ్లీలో లెక్కలతో సహా సీఎం సభ దృష్టికి తెచ్చారని, అసెంబ్లీలో చర్చ సందర్భంగా అనేక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సలహాలు సూచనలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని ఆయన పేర్కొన్నారు. 3.1శాతం మంది మాత్రమే ఇంటి యజమానులు సర్వేలో పాల్గొనలేదన్నారు. కొద్దిమంది ఇంటికి తాళాలు వేసి వెళ్లారని ఆయన తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వాళ్ళు ఉద్దేశపూర్వకంగా సర్వేకు రాలేదని, సర్వేలో పాల్గొని వారి కోసం మరోసారి కుటుంబ సర్వేకు ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మరో అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. టోల్ ఫ్రీ ద్వారా కూడా సమాచారాన్ని ఇస్తే ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని భట్టి విక్రమార్క తెలిపారు. మండల కేంద్రాల్లో రాష్ట్ర జనాభా లెక్కల్లోకి రావాలని అందర్ని కోరుతున్నామన్నారు. అంతేకాకుండా.. 'లెక్కలోకి వచ్చి జన జీవన స్రవంతిలో కలవాలని కేసీఆర్ లాంటి వాళ్ళను కోరుతున్నాను. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు వివరాల నమోదు పూర్తి చేసి? లెక్కలన్నీ క్యాబినెట్ లో పెట్టి బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. మార్చి మొదటి వారంలో క్యాబినెట్ లో పెట్టి తర్వాత అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేస్తాం. .ఈ బిల్లును కేంద్రానికి పంపి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తాం. పార్లమెంటు లో కూడా ఈ బిల్ పెట్టి ఆమోదించేలా రాహుల్ గాంధీని, ప్రధానిని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి వారి మద్దతు కూడా గడతాం. దశాబ్దాల బిసిల కల నెరవేర్చుతాం. కలసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను తీసుకుని ఢిల్లీ వెళతాం. స్థానిక సంస్థల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేస్తాం. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం మేం చేసే కార్యక్రమానికి మద్దతు పలకాలని కోరుతున్నాం. ప్రగతిశీల భావజాలలు ఉన్న అందరు కలిసి రావాలి.' అని భట్టి అన్నారు.

## ఇంత వరకు హెూంగార్డులకు జీతాలు ఇవ్వకపోడం సిగ్గుచేటు

(మొదటి పేజీ తరువాయి)

పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. ఈఎంఐలు చెల్లించకపోవడం వల్ల బ్యాంకు అధికారులు ఫోన్లు చేసి నిలదీస్తున్న పరిస్థితి ఉందని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి నెలా ఇదే తీరు కొనసాగుతున్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని ధ్వజమెత్తారు. మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీరికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు పెడుతున్నారని విమర్శించారు. ఇది ప్రజా పాలన కాదు, ప్రజా వ్యతిరేక పాలన అని ఆక్షేపించారు. హెూంగార్డులకు వేతనాలు తక్షణం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

# రైతులకు సాగు నీరు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

● బయ్యన్న వాగు నీరు విడుదలతో రైతుల కళ్ళలో ఆనందం


● వడ్డేకోతపల్లి గ్రామంలోని చెక్ డ్యామ్ సందర్శించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి





**తొలి అక్షరం/పెద్దవంగర ఫిబ్రవరి 12:** పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని ఝాన్సీ రెడ్డి పెద్ద వంగర మండల రైతుల సాగు నీటి సమస్యలపై దృష్టి సారించి, వడ్డేకొత్తపల్లి గ్రామంలోని చెక్ డ్యామ్‌ను సందర్శించారు. నీటి ప్రవాహాన్ని పరిశీలించి, రైతులకు సాగు నీటి అందుబాటు పెంచేందుకు తగిన చర్యలు తీసుకున్నారు ఇటీవల మండలంలోని రైతులు సాగు నీటి కొరతతో ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి వచ్చింది. వెంటనే బయ్యన్నవాగు రిజర్వాయర్‌ను రైతులతో కలిసి సందర్శించి, ఉన్నతాధికారులతో సమావేశమై నీటిని విడుదల చేయాలని కోరారు. అధికారులు వెంటనే స్పందించి, సాగు నీటి విడుదల చేపట్టారు, తద్వారా రైతుల సాగు అవసరాలు తీరాయి.వడ్డేకొత్తపల్లి చెక్ డ్యామ్‌ను స్వయంగా సందర్శించి, నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. రైతులతో కలిసి నీటి ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఫోన్లో ఆదేశించారు.నీటి ప్రవాహానికి శుభారంభంగా పూజలు నిర్వహించి, రైతులకు మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.పాలకుర్తి నియోజకవర్గ రైతుల సంక్షేమమే నా ప్రాధాన్యత. వారి కష్టసుఖాలలో నేనూ భాగస్వామినవుతాను అని అన్నారు. రైతులకు సాగునీరు నిరంతరంగా అందించేందుకు కృషి చేస్తాం అని, నీటి వనరుల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాం అని తెలిపారు.ఏ రైతు ఇబ్బంది పడినా, ఆయన సమస్య నా సమస్య. రైతుల కోసం ఎంతదూరమైనా వెళ్తాను అని స్పష్టం చేశారు.నీటి విడుదలకు కారణమైన ఎమ్మెల్యే గారికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. చాలా కాలంగా సాగు నీటి కోసం ఎదురు చూశాం, ఇప్పుడు మా భూములకు మళ్లీ జీవం లభించింది” అని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వానికి తమ మద్దతు ఉంటుందని, రైతులు హామీ ఇచ్చారు. మండల రైతులకు సాగునీటి అందుబాటు పెరిగింది. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి రైతుల కష్టాలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని రైతులు ఆనందం ఆనందం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమం ద్వారా మరోసారి నిరూపితమైంది. పాలకుర్తి నియోజకవర్గాన్ని సాగు నీటి లభ్యతలో అభివృద్ధి మోడల్‌గా మార్చే దిశగా ప్రభుత్వం చొరవ తీసుకుంటోంది.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్. మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ నెమరుగోమ్ముల ప్రవీణ్ రావు. మండల పార్టీ ప్రధానకార్యదర్శి పొడిశెట్టి సైదులు.గ్రామ పార్టీ అధ్యక్షులు దంతలపెల్లి ఉపేందర్. మాజీ ఎంపీటీసీ దంతలపెల్లి రవి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బండారి వెంకన్న.పార్టీ సీనియర్ నాయకులు, తోటకూరి శ్రీనివాస్. వేముల వెంకన్న. ముత్తినేని శ్రీనివాస్. శివరాత్రి సంపత్.యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిసు హరికృష్ణ. షతిషు.యువజన నాయకులు, మహిళ నాయకులు, గ్రామ రైతులు, తదితరులు,పాల్గొన్నారు

## గుద్దేటి కారుణ్య రెడ్డి పుష్పాలంకరణ వేడుకకు హాజరైన మేకల నాగన్న



**తొలి అక్షరం/కురవి, ఫిబ్రవరి 12:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం ఇ రోజు జరిగిన రాజోలు గ్రామ వాస్తవ్యులు గుద్దేటి వెంకటరెడ్డి – లావణ్య దంపతుల ఏకైక కుమార్తె గుద్దేటి కారుణ్య రెడ్డి కీ కురవి వీరభద్ర ఫంక్షన్ హాల్ లో పుష్పాలంకరణ ఓణిల వేడుక జరిపించనైనది అట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మేకల నాగన్న కారుణ్య రెడ్డికీ అక్షింతలేసి ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలోని యాదవ్, పడాల మల్లయ్య, పోతుల,దిలీప్ తక్కెళ్ళపల్లి, వెంకటరమణ రాజేందర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఇద్దరు ఉపాధ్యాయులకు ఒకరోజు వేతనం నిలుపుదల

### - మండల విద్యాధికారి రామ్మోహన్ రావు

**తొలి అక్షరం/నర్సింహులపేట, ఫిబ్రవరి 12:** మండలంలోని వస్రాం తండ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల ప్రకారం సమయపాలన పాటించనందుకు షోకాజ్ నోటీసు ను జారీ చేస్తూ ఒకరోజు వేతనం నిలిపివేయడం జరిగిందని మండల విద్యాధికారి రామ్మోహన్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మైరాడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా రైతుల సదస్సు



**తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 12:** రంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని తోపనపల్లి గ్రామంలో రైతు వేదికలో జరిగిన మైరాడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా రైతుల సదస్సు కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరిష్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో నెక్కొండ ఎంఈఓ రత్నమాల జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్, మాజీ నెక్కొండ ఎంపీటీసీ ఈదునూరి ప్రభాకర్, గ్రామ నాయకులు కిషన్ రెడ్డి, వర్రె మల్లేష్, శివ శంకర్, తిరుమల్, ప్రణ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మహంకాళి యాదగిరి తదితర నాయకులు పాల్గొన్నారు.

## మొక్క నాటిన మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

**తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని నేరేడు పండ్ల మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య. నెక్కొండ మండలంలోని తోపనపల్లి గ్రామంలోని రైతు వేదిక ప్రాంగణంలో మహిళా రైతు సదస్సు ప్రాజెక్టు కోఆర్డినేటర్ కే. శ్రీనివాస్ రావు వారి సమక్షంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, వారి ఆధ్వర్యంలో గుడ్రపల్లి గ్రామ వాస్తవ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మానవాళి ప్రాణవాయువు జీవులకు చెట్లే జీవనాధారం కనుక నేరేడు పండ్ల మొక్కను నాటించడం జరిగింది. ఈ మొక్క చెట్టు పెరిగేంతవరకు నీళ్లు పోసి పెంచే బాధ్యత నాదే అన్నారు. వన ప్రేమికుడు సమ్మయ్య కాలుష్యం నివారించడానికి పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల విద్యాధికారి రత్నమాల. సైంటిస్ట్ అనిల్ కుమార్. చింతయ్య. బాల సాబు శ్రీనివాసు. యాదగిరి. డాక్టర్ రాజేష్. షేక్ హలీ. దాస్. రైతులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ జర్నలిస్టు యూనియన్(TJU) ఆధ్వర్యంలో బయ్యారం ఎస్సై తిరుపతి సమక్షంలో క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



**తొలి అక్షరం/బయ్యారం,ఫిబ్రవరి 12:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కేంద్రంలో బయ్యారం పోలీస్ స్టేషన్లో ఈరోజు జరిగిన తెలంగాణ యూనియన్ జర్నలిస్ట్( TJU) డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై తిరుపతి ఎస్సై తిరుపతి మాట్లాడుతూ జర్నలిస్ట్ అంటే ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలని కానీ సమస్యలను రెచ్చగొట్టే విధంగా ఉండకూడదు అందుకు ప్రతి జర్నలిస్టు సహకరించుకుంటూ ముందుకు కొనసాగాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పోతుల దిలీప్ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సహాయ కార్యదర్శి మట్ల కిషోర్ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చల్ల గోవర్ధన్ తెలంగాణ యూనియన్ జర్నలిస్టు సభ్యులు తేజావత్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు

## శివ స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

● కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ బీజేపీ ఇంచార్జ్ అందె బాబయ్య



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి12:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని బైపాస్ వద్ద ఉన్నటువంటి మైసమ్మ దేవాలయం దగ్గర ఈరోజు మధ్యాహ్నం అందె బాబయ్య గారి ఆధ్వర్యంలో శివ స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనే స్వయంగా అందరికీ భోజనం వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం మహా దానమని పురాణాలు చెబుతున్నాయి. ఈ పవిత్ర సేవలో భాగస్వామ్యం కావడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు . స్వాముల ఆశీస్సులతో మరింత సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు నేను సిద్ధంగా ఉన్నాను” అని అన్నారు. స్వాములను ఉద్దేశించి మాట్లాడుతూ, “భక్తుల సహకారంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించేందుకు తాము కట్టుబడి ఉన్నామని, సామాజిక సేవలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని” ఈ మహా అన్నదాన కార్యక్రమంలో వందలాది భక్తులు పాల్గొని స్వచ్ఛమైన ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ శివ స్వాములు ఆశీస్సులు అందజేశారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ప్రశాంత్ ముదిరాజ్, రఘునాథ్ యాదవ్, శ్రీధర్ వర్మ, రవి నాయక్, వెంకటేష్ యాదవ్, వెంకటేష్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## మండల బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

● ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

● నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి







**తొలి అక్షరం/పెద్దవంగర ఫిబ్రవరి 12:** పెద్దవంగర మండల కేంద్రం లోని సాయి గార్డెన్ లొ జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలొ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూప్రతీ ఒక్క కార్యకర్త ధైరంగా ముందుకు వెళ్ళాలి రానున్న స్థానిక ల్లో మనదే విజయం ఎవ్వరు బయపడకండి మీకు ఏ కష్టం వచ్చిన నేనున్నా మహిళలను మోసం చేసి ఓట్లేసుకున్న వారిని ప్రశ్నించండి మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా అబద్ధాలతోనే కాలం వెలదీస్తుంది.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పిటిసి స్థానాలు ఆరు మండలాల్లో మన పార్టీ గెలవబోతున్నది అన్నారు ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డులు ఎటు పోయినాయి. 420 అమలు మీకు 420 కింద పోయినట్టేనా.అన్నారు స్థానిక ఎన్నికలు వస్తున్నాయని గ్రామ సభలు పెట్టి గ్రామాల్లో అలుజడలు సృష్టిస్తున్నారు.ఇన్ని రోజులు చేసినా సర్వేలు... ఉత్తవైన ఇదేనా ప్రజాపాలన...కనీసం రైతులకు నీళ్లు ఇచ్చే దిక్కు లేదు ఇ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికలు ఉన్నాయనే ఈ ప్రభుత్వం మళ్ళీ ప్రజలను పక్క దారి పట్టిస్తుంది.ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు ఈ స్థానిక ఎలక్షన్ లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పటం ఖాయం. అన్నారు ఇప్పుడు స్థానిక ఎలక్షన్లు ఉన్నాయని లీడర్ లకు గాళం వేసి జాయినింగ్ చేస్తున్నారు.అన్నారు ఈ కార్యక్రమం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య. ప్రధానకార్యదర్శి శ్రీరామ్ సంజయ్. మాజీ జడ్పీటీసీ శ్రీరామ్ సుదీర్. మండల సీనియర్ నాయకులు కేతేరెడ్డి సోమ నర్సింహారెడ్డి. పాలకుర్తి యాదగిరి రావు మండల,యూత్ నాయకులు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు

## విద్యా వాలంటీర్ కి 27 వేల రూపాయల గౌరవ వేతనం అందజేత

● గౌరవ వేతనం అందజేసిన కొందుర్గు మండలం మాజీ ఎంపీపీ రాజేష్ పటేల్




**తొలి అక్షరం/కొందుర్గ్, ఫిబ్రవరి12 :** రంగారెడ్డి జిల్లా,కొందుర్గ్ మండల కేంద్రం గౌడ్స్ కాలనీలో గల ప్రాథమికొన్నత పాఠశాలలో పనిచేస్తున్న విద్యా వాలంటీర్ కు కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ గౌరవ వేతనం అందజేశారు. ఈ విద్యా సంవత్సరం జూన్ నెల 2024 నుండి ప్రతి నెల 3వేల చొప్పున 27వేల రూపాయల గౌరవ వేతనం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు పరమేశ్వరి, ప్రియారంజని, ప్రశాంతి,మౌనిక మరియు పిఎసిఎస్ డైరెక్టర్ జగదీశ్వర్ గౌడ్ మాజీ ఎంపిటిసి గోపాల్, రమేష్, రాజు గౌడ్, నవీన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించండి

● నిరుద్యోగ, ఉద్యోగ వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

● "నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి" బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి12:** వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గ బిజెపి బలపరిచిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ సరోత్తం రెడ్డికి మద్దత్తుగా ఈరోజు భూపాలపల్లి నియోజకవర్గంలో లింగంపల్లి ప్రసాద్ రావు అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూబిజెపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పని చేసి బిజెపి బలపరిచిన అభ్యర్థి సరోత్తం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని దిషానిర్దేశం చేసారు. తెలంగాణా ఉద్యమం తరువాత పదేళ్ళ బీఆర్ఎస్ పాలన లో నిరుద్యోగ యువతను ఉపాధ్యాయులను మోసం చేసిందని, అదేవిదంగా 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఉపాధ్యాయులకు అనేక రకాల హామీలు ఇచ్చి నెరవేర్చడం లో పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. ఈ రెండు పార్టీలు ఒక్కటేనని నిరుద్యోగ, ఉపాధ్యాయ వర్గాలను మోసం చేశారని అన్నారు. గత బీఆర్ఎస్‌లో G.O. 317 వెలువడిన సమయంలో ఉపాధ్యాయులకు బిజెపి అండగా నిలిచిందని తెలిపారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ ద్వారా విద్యా రంగంలో అనేక మార్పులు చోటుచేసుకొనున్నాయని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ సంవత్సరం బడ్జెట్ లో ఉపాధ్యాయ వర్గాల కోసం ఇన్కమ్ టాక్స్ ఎక్సంప్షన్ ఇచ్చిందని అన్నారు. నిరుద్యోగ ఉపాధ్యాయ వర్గాల అభివృద్ధి మోడీ ప్రభుత్వం తోనే సాధ్యమని, అందుకోసం అందరూ కష్టపడి పని చేసి బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రాంచంద్రారెడ్డి, కన్నం యుగేందర్, చందుపట్ల సత్యపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జన్నె మొగిలి, రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ రాయరాకుల మొగిలి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ రవికిరణ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిప్, ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు జగ్గయ్య నాయకులు దుప్పటి భద్రయ్య దొంగల రాజేందర్, సుంకరి మనోహర్ రెడ్డి నారాయణరెడ్డి వివిధ మండల అధ్యక్షులు కన్వీనర్లు బండి శ్రీను నరహరిశెట్టి రామకృష్ణ విప్లవ కుమార్ రాజేందర్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి నాయకులు మాచనవేన రవీందర్ విష్ణ యాదవ్ కానుగుల నాగరాజు రాకేష్ రెడ్డి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నాణ్యత ప్రమాణల సంస్థ వర్చువల్ సమీక్ష (ఎన్ క్యూ ఏ ఎస్)

● డాక్టర్ షకీలా, డాక్టర్ సీజల్ షా ● డాక్టర్ బి వెంకటేశ్వరరావు జిల్లా వైద్యాధికారి



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి12:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ డివిజన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్తూరు ఏరియాలోని సబ్ సెంటర్ ఎస్ బి పల్లి లో జాతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థ వారు వర్చువల్ గా సబ్ సెంటర్ ఎస్ బి పల్లి గ్రామంలోని వైద్య సేవలను పరిశీలించారు. ఇక్కడ నిర్వహించే రోజువారి సేవలను... సోమవారము.. యువ క్లినిక్, మంగళవారము.. ఏఎన్ సి క్లినిక్, బుధవారము.. పిల్లల టీకాలు, గురువారము.. వయోవృద్ధుల క్లినిక్, శుక్రవారం..ఫ్రైడే డ్రై డే, శనివారము.. పిల్లల టీకాల కార్యక్రమాలను, ఇక్కడ సబ్ సెంటర్ లో పనిచేస్తున్న ఎంఎల్ హెచ్ పి వైద్యాధికారి డాక్టర్ బి రామ్ నాయక్ మరియు ఏఎన్ఎం దుర్గా, సుజాత మరియు ఆశలు నిర్వహిస్తున్నారు. వీరు నిర్వహించే కార్యక్రమాలను రాష్ట్రస్థాయి ఎన్క్వాస్(ఎన్ క్యూ ఏ ఎస్) టీం వారు మరియు జిల్లా ఎన్క్వాస్ టీమ్ వారు పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో జాతీయ నాణ్యత ప్రమాణాల సంస్థ వారు వర్చువల్ గా పరిశీలిస్తున్న సమయంలో రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు ఆకస్మికంగా ఎస్ బి పల్లి సబ్ సెంటర్ ను సందర్శించారు. సబ్ సెంటర్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను అక్కడ ఎమ్మెల్యే హెచ్ పి వైద్యాధికారి డాక్టర్ రామ్ నాయక్ మరియు ఏఎన్ఎంలతో జిల్లా వైద్యాధికారి మాట్లాడి, వారు అందించే సేవలను తెలుసుకున్నారు. తరువాత జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు జాతీయ నాణ్యత ప్రమాణల సంస్థ డాక్టర్ షకీలా గారితో ఎస్ భి పల్లి సబ్ సెంటర్ యొక్క సేవల గురించి వర్చువల్ గా మాట్లాడుతూ, ఈ యొక్క ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య సేవలు బాగా ఉన్నాయని, సబ్ సెంటర్ ఎస్ బి పల్లి యొక్క సిబ్బంది పనితీరు బాగా ఉందని పేర్కొంటూ తప్పకుండా ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ ప్రాణాల సంస్థ సర్టిఫికెట్ పొందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ షకీలా మేడంను కోరారు.. అందుకుగాను గాను, డాక్టర్ షకీలా స్పందిస్తూ తప్పకుండా తమ యొక్క నివేదిక రిపోర్టు ను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి, ఈ యొక్క ఆరోగ్య కేంద్రానికి జాతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థ నుంచి వచ్చే సర్టిఫికెట్ ఇచ్చే విధంగా తాను సహాయ పడతానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరికిషన్ ఎం.ఎల్ హెచ్ పి వైద్యాధికారు లు రాము నాయక్, సరిత, రాష్ట్రస్థాయి ఎన్ క్వాస్ టీం కన్సల్టెంట్ వినయ్, రంగారెడ్డి జిల్లా ఎంక్వస్ టీం కన్సల్టెంట్ రాము, జిల్లా డిపిఎమ్ఓ అక్రమ్, షాద్నగర్ డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ జే.శ్రీనివాసులు, సిహెచ్ఓ నాగేష్, హెల్త్ సూపర్వైజర్ అనసూయ, ఫార్మసిస్ట్ శ్రీనివాస్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ శివకుమార్, డీఈవో నీరజ, ఏఎన్ఎంలు దుర్గ, సుజాత మరియు ఆశాలు పాల్గొన్నారు.




# చిన్నారి పాపకు చికిత్స నిమిత్తం 10000/- పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఆదివాసీ హెల్ప్లైన్

● ఆదివాసి గుండెల్లో ఎప్పటికీ మరవలేనిది ఏదైనా ఉందంటే అది కేవలం ఆదివాసి హెల్ప్ లైన్ మాత్రమే కబ్బాకుల రవి ● ఆదివాసి నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఆదివాసి హెల్ప్ లైన్ కబ్బాకుల రవి





**తొలి అక్షరం/ఇల్లందు, ఫిబ్రవరి 12:** ఈ రోజు ఇల్లందు నియోజకవర్గం లో టేకులపల్లి మండలం లో కోయగూడెం గ్రామానికి చెందిన పూణెం లవ్ కుమార్, సోనియా వారి 2 నెలల వయస్సు కలిగిన బాబు ఊపిరితిత్తుల సంభందిత అనారోగ్యం తో ఖమ్మం హాస్పిటల్ లో చికిత్స చేయిస్తున్నారు. హాస్పిటల్ ఖర్చులు వారి స్తోమతను అధిగమించడం తో ఆదివాసీ హెల్ప్లైన్ ను సంప్రదించి ఆర్థిక సహాయాన్ని కోరారు తక్షణ సహాయం గా వారికీ సంస్థ ద్వారా సేకరించిన పైకం నుండి 10000/- పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఆదివాసీ హెల్ప్ వ్యవస్థాపకులు కబ్బాకుల రవి, హెల్ప్ లైన్ ప్రధాన కార్యదర్శి కుంజ కృష్ణ, కోశాధికారి ఉండం నాగేందర్ రావు, ఉపాధ్యక్షులు చాపల రమేష్ బాబు, కార్యవర్గ సభ్యులు మోకాళ్ళ మోహన్ రావు, గలిగె రాంబాబు, కల్తీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నిడదవెల్లి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

● బహుమతులు అందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

● విన్నర్ టీం:కేశంపేట టీం ● రన్నర్ టీం : బోదునంపల్లి టీం





**తొలి అక్షరం/కేశంపేట, ఫిబ్రవరి12:** మన జాతీయ క్రీడా హాకీ అయినప్పటికీ, భారతదేశంలో క్రికెట్ ఆటకు ఉన్నంత మక్కువ అంతా ఇంకా కాదు. చాలామంది యువత మన ఇండియన్ క్రికెటర్లకు ప్రాణమిచ్చే అభిమానులుగా ఉంటారని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. కేశంపేట మండలం నిడదవెల్లి గ్రామంలో నిడదవెల్లి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి క్రికెట్ పోటీలలో గెలుపొందిన కేశంపేట టీంకు, రన్నర్ ఆఫ్ గా నిలిచిన బొదునంపల్లి టీంకు బహుమతులు అందజేశారు. క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ మనదేశంలో జాతీయ క్రీడ కన్నా కూడా ఎక్కువ మంది అభిమానులు కలిగిన ఏకైక క్రీడా క్రికెట్ అంటూ, పట్టుదలగా ప్రాక్టీస్ చేసి ఏదైనా సాధ్యమే, మండల స్థాయి నుండి క్రీడాకారులు జాతీయ స్థాయి వరకు ఎదగాలని, క్రీడాకారులకు ఎల్లప్పుడూ తన ప్రోత్సాహం ఉంటుందని, కృషి పట్టుదల ఉంటే క్రికెట్ క్రీడలో అద్భుతంగా రాణించవచ్చని, మంచి టెక్నిక్ కలిగిన ఆట క్రికెట్ అని అన్నారు. యువత నిరంతరం సాధన చేస్తూ ఉంటే క్రికెట్ ఆటలో అద్భుతాలు సృష్టించవచ్చని, మంచి ఆటగాలుగా రాణించి తమ కుటుంబానికి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ వైస్ ఎంపిపి సురేందర్, నిడదవెల్లి మాజీ ఉప సర్పంచ్ మల్లయ్య,పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బుజ్జి రాంచందర్ నాయక్, పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, కీ"శే " ఆకుల రుక్కమ శ్రీరాములు జ్ఞాపకర్థం వారి వారసులు ఆకులవెంకటేష్ , శ్రీశైలం నిర్వహించారు వారితో పాటు ఆర్గనైజర్స్ ఫైజాన్, వెంకటేష్, మహేష్, భారత్ శివ, రామాంజన్ రెడ్డి, మరియు బీఆర్ఎస్ నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో విద్యా రంగానికి మొండి చేయి

● రాష్ట్రాల హక్కులను లాక్కుని చర్యల్లో బిజెపి వ్యూహం

● విద్యను కార్పోటీకరణ , ప్రైవేటీకరణ బాటలు చేస్తున్న బీజేపీ

● ఆర్ఎస్ఎస్ వ్యూహాలు విద్యారంగంలో అమలుకు చర్యలు

**తొలి అక్షరం/ నెక్కొండ, ఫిబ్రవరి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్.నెక్కొండ మండల కేంద్రంలో నిరసన నెక్కొండ మండలంలోని అంబేద్కర్ సెంటర్లో ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం భర్జంట్ పత్రాలను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్లో విద్యా రంగానికి మొండి చేయి చూపించిందని అన్నారు. గత బడ్జెట్ కంటే ఈ బడ్జెట్లో నామమాత్రంగా 0.2 శాతం మాత్రమే పెరిగిందని అన్నారు. బడ్జెట్లో ఏమాత్రం సరిపోదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫెలోషిప్లను విడుదల చేయకుండా ఫెలోషిప్ లకు నిధులు కేటాయించడం లేదని, ఉన్నత విద్యను పూర్తిగా అరగోత నిధులతో విద్యారంగాన్ని ఈ బడ్జెట్ ఏ మాత్రం సరిపోదని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పునరాలోచించే విద్యారంగానికి 10% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐనెక్కొండ మండల కమిటీ సభ్యులు రాజేష్, విజేందర్, అజయ్, బన్నీ, రాహుల్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే..అంతే..!!

● పిడిపిపి ఆక్ట్, ఎమ్, ఎమ్, ఆక్యూ ఇంప్లిమెంట్.. ● గతంలో కేసు నమోదు ఐతే రెట్టింపు చర్యలు: ఎస్సై చిర్ర రమేష్ బాబు..




**తొలి అక్షరం/నెల్లికుదురు, ఫిబ్రవరి 12:** ఇసుక అక్రమ రవాణా కు పాల్పడితే కఠిన మైన సెక్షన్ల కింద పి డి పి పి యాక్ట్, మైన్స్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై సిహెచ్ రమేష్ బాబు హెచ్చరించారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక ఆదేశాల మేరకు మండలంలో మేచరాజుపల్లి ఎర్రబెల్లి గూడెం కాచి కాచికల్,రామన్నగూడెం నెల్లికుదురు బ్రాహ్మణ కొత్తపల్లి మదనతూర్తి మునిగలవీడు, గ్రామాలకు సమీపంగానున్న ఆకేరు వాగు నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇసుక రవాణాకు పాల్పడితే కఠినమైన సెక్షన్ల కింద పి డి పిపీ యాక్ట్, మైన్స్ యాక్ట్ ప్రకారం కేసులు పెట్టడం జరుగుతుందన్నారు.ఇసుక తవ్వకాలు చేపడుతున్న ప్రదేశాల్లో వాగుకు సమీపంగా కంద కాలతవ్వకాలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఇసుక తరలించే ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని న్యాయస్థానానికి అప్పగించినట్లు, గతంలో ఇసుక తరలిస్తూ పట్టుబడి కేసులు నమోదయి ఉంటే. వాటిని పరిగణలో తీసుకొని, శిక్షను రెట్టింపు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# చాపల వేటకు వెళ్లి కరెంట్ షాక్ గురై మత్స్యకారుడు మృతి






**తొలి అక్షరం/నర్సింహులపేట, ఫిబ్రవరి 12:** నర్సింహుళపేట మండలం లోని రామన్న గూడెం గ్రామానికి చెందిన దుండి ఉప్పలయ్య దుండి బిక్షం వయస్సు 45 సంవత్సరాలు భార్య మంజుల ఇద్దరు పిల్లలు ఉన్నారు చాపల వేటకు వెంకన్న చెరువు సమీపములో గుంటలో చాపల వేటకు వెళ్లి కరెంట్ షాక్ గురై మత్స్యకారుడు మృతి చెందాడు స్థానికులు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించడంతో స్థానిక ఎస్సై సురేష్ సమాచారాన్ని తెలుసుకొని విచారించి పోస్టుమార్టం నిమిత్తం మత్స్యకారుని మృతదేహాన్ని మహబూబాద్ ఏరియా హాస్పిటల్ కి తరలించడం జరిగింది తన భర్త చేపల వేటకు వెళ్లి కరెంట్ షాక్ గురై మృతి చెందడాన్ని తన భార్యకు చెప్పడంతో బోరున విలపించారు ఊరి తమ ఆర్థిక పరిస్థితిని చూసి చెలించి ప్రభుత్వం మత్స్యకారునికి ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆర్థిక సాయం చేయాలని కోరడం జరిగింది.

# ఇమ్మడి సురేష్ ఆధ్వర్యంలో మినీ మేడారం సందర్భంగా సమ్మక్క సారక్క వనదేవతలను ఊరేగింపు





**తొలి అక్షరం/ బయ్యారం ఫిబ్రవరి 12:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఇల్లందు రహదారి పక్కన గంధంపల్లి లో ఉన్న సమ్మక్క సారక్క దేవస్థానం మినీ మేడారం పండగ 12,13,14 తేదీల్లో ఘనంగా నిర్వహించును గుడి పూజారి ఇమ్మడి సురేష్ ఆధ్వర్యంలో సమ్మక్క సారక్క వనదేవతలను కొన్ని గ్రామపంచాయతీలలో ఊరేగించడం జరిగింది



## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అన్న వితరణ కార్యక్రమం

**తొలి అక్షరం/ఫరూక్ నగర్, ఫిబ్రవరి12:** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండల్ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో పౌర్ణమి సందర్భంగా ప్రతినెల పౌర్ణమి రోజు అన్న వితరణలో భాగంగా ఈరోజు మాగాపూర్ణిమ సందర్భంగా అన్నవితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ గుప్తా, నీల రవీందర్ హన్మారి మురళీధర్ గుప్తా గద్దం ఆంజనేయులు, వీరేష్ ,అశోక్ పోల బాలరాజ్, గజవాడ యశ్వంత్ రాజ్, తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడిపై జరిగిన దాడిని ఖండించిన షాద్ నగర్ బ్రాహ్మణ సమాఖ్య....!



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి12:** బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు జి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రామ్ మందిర్ లో చిలుకూరు బాలాజీ గుడి పూజారి శ్రీ రంగరాజన్ మీద జరిగిన దాడిని ఖండిస్తూ ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావుతో పాటు షాద్నగర్ టౌన్అధ్యక్షులు సుజీవన్, రాజశేఖర్ శర్మ, వెంకట చారి, సుకుమార్, కృష్ణమోహన్ వేణుగోపాల్, శ్రీకాంత్, వంగిపురం శ్రీనివాస్, గజేంద్ర, ఉమా శంకర్, కిరణ్ కుమార్ శర్మ, వెంకటరమణ, సుదర్శన్ రావు, సంతోష్ కుమార్ శర్మ సుదర్శన్ రావు, వెంకటాచారి, రాజగోపాల్, పూర్ణచంద్ర, శ్రీ హర్ష, దివ్య సాయి పంతులు, కిరణ్ కుమార్ చార్యులు అలాగే మహిళా అధ్యక్షురాలు, సంయుక్త, మాత శ్రీ జానకమ్మ , వీణ, కమలమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ప్రారంభమైన శ్రీసమ్మక్క జాతర...!

### - శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలకు జిఎం ప్రత్యేక పూజలు

**తొలి అక్షరం/గోదావరిఖని: ఫిబ్రవరి 12:** గోదావరిఖని శివారు గోదావరినది తీరంలో శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని ఆర్జీ1 జిఎం లలిత్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. సింగరేణి ద్వారా భక్తుల సౌకర్యార్థం చేస్తున్న పలు ఏర్పాట్ల కోసం జిఎం అధికారులతో కలిసి పరిశీలించారు. జిఎం మాట్లాడుతూ, సింగరేణి సి%డ%ఎండి, ఎమ్మెల్యేల సూచనల మేరకు ఎంతో మహిమ గల అమ్మ వారి దేవాలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు అనుమతులు వచ్చాయని, వారి సూచనల మేరకు భక్తులకు అవసరమైన అన్నిరకాల ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. భక్తులకు కనీస అవసరాలు కల్పించాలని తాత్కాలిక వసతులు కల్పించి పనులను పూర్తి చేయాలని సంబధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధి కి సహకరించ గలరు

**తొలి అక్షరం/కోరుట్ల 12:** బుధవారం మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో ప్రజల నుండి ఇంటి పన్ను కలెక్షన్ రాబట్టటానికి కమిషనర్ పాల్గొన్నారు కమిషనర్ మాట్లాడు తూ మెట్ పల్లి ప్రజలందరూ ము న్సిపాలిటీకి ఇంటి పన్ను మరియు నల్ల బిల్లు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపి నారు ప్రజలు ఇంతవరకు ఇంటి పన్ను గాని నల్ల బిల్లు గాని చెల్లించ కపోతే చెల్లించగలరని తెలిపినారు రెవెన్యూ ఆఫీస ర్ మీర్జా అజ్మతుల్లా బేగ్ ఆర్ఐ అ క్షయ్ కుమార్ ముజీబ్ నవీన్ చిరం జీవి విజయ్ పాల్గొన్నారు

## అక్రమ దందాలకు పాల్పడిన విలేకరుల అరెస్టు..

**తొలి అక్షరం/వేమనపల్లి:** మంచిర్యాల జిల్లా చెన్నూరు వేమన పల్లి నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో విలేఖరుల ముసుగులో అక్రమ దందాలకు పాల్పడుతున్న ఏడుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి ఒక కారు, 90 వేల రూపాయల నగదు స్వాధీనం చ్సేకున్నారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ.. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**● బీజేపీ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్**



**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి12:** నేడు మనం గొప్ప యోధుడు, మహానాయకుడు, గోర బంజారా సమాజానికి ఆదర్శప్రాయుడు అయిన శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించాలి. సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజాన్ని ఐక్యంగా చేర్చి, ప్రజలకు సమానత్వం, న్యాయం, ధర్మ మార్గాన్ని బోధించిన మహోన్నత నేత. సేవాలాల్ మహారాజ్ గొప్పతనం ఆయన బంజారా సమాజం మాత్రమే కాకుండా, మొత్తం భారతదేశానికి స్ఫూర్తిదాయకమైన నాయకుడు. అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన సామాజిక సమతావాది. ఆధ్యాత్మికత, ధర్మం, సమాజ సేవ లో తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు. అలాంటి గొప్ప నాయకుడి జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మేము డిమాండ్ చేస్తున్నాం!**మా మొక్క డిమాండ్లు** 1.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సేవాలాల్ జయంతిని జరపాలి. 2. సేవాలాల్ మహారాజ్ పేరు మీద ప్రభుత్వ ప్రాంగణాల్లో విగ్రహాలు ఏర్పాటుచేయాలి. 3. స్కూల్స్, కాలేజీలలో సేవాలాల్ జీవిత చరిత్రపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. 4. బంజారా భవన్ లేదా సేవాలాల్ రిసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలి. 5. ప్రతి జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ వేడుకలను జరిపేలా చర్యలు తీసుకోవాలి. మేము ప్రభుత్వానికి హెచ్చరిక ఇస్తున్నాం! బంజారా సమాజం మన సంస్కృతి, హక్కులను నిర్లక్ష్యం చేయించే విధంగా ఏ చర్యనూ మేము సహించము.ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఉద్యమం చేపట్టాల్సి వస్తుంది. ప్రతి బంజారా నాయకుడు, ప్రతి సామాజిక కార్యకర్త, ప్రతి హక్కుల కోసం పోరాడే వ్యక్తి ఈ డిమాండ్ కు మద్దతు ఇవ్వాలి.**ఒకటిగా ముందుకు సాగుదాం!** భారతీయ జనతా పార్టీ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు కట్టుబడి ఉంది. ప్రభుత్వం తక్షణమే ఈ డిమాండ్లను పరిష్కరించాలని మేము కఠినంగా డిమాండ్ చేస్తున్నాం!

## న్యాచురోపతి చికిత్స ద్వారా పలు వ్యాదులకు శాశ్వత పరిష్కారం: డాక్టర్ కార్తీక్ రెడ్డి

**● జీనోమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికల్ అవగాహన కార్యక్రమం**

**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, ఫిబ్రవరి 12:** ఉబకాయం,మధుమేహం, మానసిక ఒత్తిడి,థైరాయిడ్, కీళ్ల నొప్పులు,ఫ్యాటీ లివర్, బిపి సంబంధించిన వ్యాధులకు న్యాచురోపతి వైద్యం ద్వారా శాశ్వత పరిష్కారం దొరుకుతుందనిన్యాచురోపతి ప్రముఖ వైద్యులు డాక్టర్ కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా జీనోమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేడిపల్లిలోని కాకతీయనగర్ లో మెడికల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం కాకతీయనగర్ కాలనీ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా డాక్టర్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ దీనిపై అవగాహన పెంచుకొని భవిష్యత్తులో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాకతీయనగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి జహంగీర్, రిటైర్డ్ డిఐజి అశోక్, కైలాసం, మూడవత్ దేనియ నాయక్, వాసంతి,అనసూయ, నాగిరెడ్డి,రమావత్ జెతునాయక్,మూడవత్ సంజీవ్ చౌహాన్,బద్రు నాయక్ పాల్గొన్నారు.

## యువత లక్ష్యాన్ని నిర్ధేశించుకోని ఆ దిశగా పయనించాలి

**తొలి అక్షరం/కోరుట్ల ఫిబ్రవరి 12:** మెట్ పల్లిలోని అంబేద్కర్ స్టేడి యంలో ఎమ్మెల్యే డా.సంజయ్ ఆ ధ్వర్యంలో జరిగిన ఎంపీఎల్ సీసన్-3 క్రికెట్ టోర్నమెంట్ విజే తలుగా నిలిచిన క్రికెట్ జట్టుకు బ హుమతుల ప్రదానోత్సవంలో పా ల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుం ట్లసంజయ్ మెట్ పల్లి లో జనవరి 1వ తేదీన ప్రారంబమైన ఎంపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో 9 టీమ్ లు పోటీ పడగా బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ పోటీల బహుమతు ల ప్రధానోత్సవంలో పాల్గొన్న ఎమ్మె ల్యే సంజయ్ హాజరై విజేతలుగా నిలిచిన ఎస్ ఆర్ జే క్రికెట్ జట్టుకు మరియు రన్నర్ గా నిలిచిన రాహు ల్ స్ట్రైకర్స్ క్రికెట్ జట్లకు బహుమ తులు ప్రధానం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ యువత లక్ష్యాన్ని నిర్ధేశిం చుకొని ఆ దిశగా పయనించాలని చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిం చాలని ఎలాంటి గొడవలకు వెళ్ల కుండా మంచి స్పూర్తితో స్నేహంగా మేలుగుతూ ఎలాంటి చెడు వ్యస నాలకు అలవాటు కాకుండా క్రీడల్లో రాణించాలని తెలిపారు.

## కాలనీ నీటి సమస్యకు ప్రత్యామ్నాయం చూపిన ఆర్జి2 ఏఐటియుసి బ్రాంచ్ నాయకులు...

**తొలి అక్షరం/8 ఇంక్లైన్ కాలనీ:** పెద్దపల్లి జిల్లా 8 ఇంక్లైన్ కాలనీ ఆర్జీ2 ఏరియాలో గత కొంతకాలంగా నెలకొన్న నీటి సమస్యను తొలగించడం కోసం ప్రత్యామ్నాయ మార్గాల గురించి ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్ ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తో మాట్లాడి గత వారం వకీల్ పల్లి గని నీటిని ఒక పైప్ లైన్ ద్వారా ఫిల్టర్ బెడ్ కి మరల్చడం జరిగింది. నీటి సమస్య తీరకపోవడంతో మరొక పైప్ లైన్ ను వకీల్ పల్లి గని నుండి ఫిల్టర్ బెడ్ నకు తీసుకోవాల్సిందిగా జనరల్ మేనేజర్ తో మాట్లాడి ఒప్పించి ఆ పైప్ లైన్ పనులను స్వయంగా వెళ్లి పర్యవేక్షించడం జరిగింది. రెండు మూడు రోజులలో ఈ లైన్ పనులు పూర్తి చేసుకొని కాలనీ వాసులకు నీటి సమస్యను తొలగిస్తామని వారు తెలపడం జరిగింది.అదేవిధంగా ఆర్జీవన్ జనరల్ మేనేజర్ దృష్టికి కూడా కాలనీ యొక్క నీటి సమస్యను తీసుకెళ్లి వివరించడం జరిగింది. తొందరలోనే కాలనీ యొక్క నీటి సమస్య తీరుతుందని ఏఐటీయూసీ ఎల్లవేళలా కార్మికులకు, కార్మిక కుటుంబాలకు అండగా ఉంటుందని ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శాంసన్ , సివిల్ డిపార్ట్మెంట్ ఇంజనీర్ రాజు, రాధాకృష్ణ , రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

### - ఆరు గ్యారంటీల అమలు, ప్రజాస్వామ్య పాలన కోసం ఉద్యమిద్దాం: ఈ. నరేష్

**తొలి అక్షరం/గోదావరిఖని: ఫిబ్రవరి 12:** సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20న జరిగే చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ బుధవారం గోదావరిఖనిలో చలో హైదరాబాద్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఐఎఫ్టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ , సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఈ నరేష్ లు మాట్లాడుతూ, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కారు అధికారం లోకొచ్చే ముందు ఆరు గ్యారంటీలను ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చిన 100 రోజులల్లో అమలు చేస్తామని చెప్పిందన్నారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు తయారైందన్నారు.ఆరు గారంటీలతో పాటు ఏడో గ్యారంటీ ప్రజాస్వామ్యాన్ని కాపాడుతానని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు.

# రైతు భరోసాలో కోతలు ఎందుకో...

**● అధికారులను నిలదీసిన రైతులు ● మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలనితాసిల్దార్ కార్యాలయంలో రైతులు ఆందోళన**

**● మాకు న్యాయం చేయకపోతే రైతులు ఆత్మహత్యలే**



**తొలి అక్షరం/నర్సింహులపేట, ఫిబ్రవరి 12:** రైతు భరోసా పడలేదని రెవెన్యూ కార్యాలయంలో అధికారులను నిలదీసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం చోటుచేసుకుంది. మండలంలోని జయపురం, బాస్ తండా, బక్క తండ, ముంగిమడుగు, బోడుకా తండా, కత్తులతండాకు చెందిన రైతులు తమకు ఒక ఎకరం 15గుంటలు ఉండగా 15గంటలకు మాత్రమే రైతు భరోసా పడిందని మిగతా ఒక ఎకరానికి రైతు భరోసా ఎందుకు పడలేదని..? అధికారులతో వాగ్వాదానికి దిగారు. రైతుల మధ్య అధికారులు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంటుండడంతో సమాచారం అందుకున్న పోలీసులు రెవెన్యూ కార్యాలయానికి చేరుకొని అధికారులతో మాట్లాడించారు. వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్, తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ%ొ% తమ వద్ద ఎలాంటి సమస్య లేదని, రైతుల ఖాతాల్లోనే నేరుగా డబ్బులు జమవుతున్నాయన్నారు. ఆందోళన చెందవద్దని రైతుల సమస్యలను లిఖిత పూర్వకంగా తమకు అందజేయాలని దానిని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. దీంతో రైతులు శాంతించి వెనిదిరిగారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు ఉన్నారు.

## కనుల పండువగా.. స్వాముల కల్యాణం

**● ఓకే మండపంపై ఇద్దరు స్వాముల కళ్యాణోత్సవం ● తరలివచ్చిన భక్తజన సందోహం ● జయపురం గ్రామంలో భక్తుల సందడి**

**● వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు**







**తొలి అక్షరం/నర్సింహులపేట,ఫిబ్రవరి12:** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం జయపురం గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి,సీతారామస్వామి అధ్యాయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి ఇద్దరి దేవుళ్లకు ఓకే సారి ఒకే కళ్యాణ మండపంపై వేణుగోపాలస్వామి రుక్మిణి సత్యభామ సీతారామస్వామిల కళ్యాణం కనుల పండువగా జరిగింది.ఈ కళ్యాణం సందర్భంగా మండపాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలు,పూలతో అందంగా అలంకరించారు.ముందుగా దేవతామూర్తులను శుద్ధ జలం పంచామృతంతో అభిషేకం చేశారు.దేవాలయపు ప్రధాన అర్చకులు శ్రీ శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.కల్యాణం తిలకించేందుకు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తరలివచ్చారు.కల్యాణం అనంతరం దేవాలయ ఆవరణలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దొనకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ సతీమణి డాక్టర్ ప్రమీల. మండల అధ్యక్షులు రమేష్. ఆలయ చైర్మన్ నెలకుర్తి అశోక్ రెడ్డి,కమిటీ సభ్యులు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా భూమిని పరిశీలించిన ఎమ్మార్వో...

### - అసైన్డ్ భూములను కబ్జా చేసే కఠిన చర్యలు తప్పవు: ఫర్వీన్ షేక్

**తొలి అక్షరం/హత్నూర్,ఫిబ్రవరి 12:** సంగారెడ్డి జిల్లా హత్నూర్ మండలం కాసాల గ్రామ శివారులో 336 సర్వేనెంబర్ భూమి కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి అంటూ వార్తా పత్రికల్లో ప్రచురితమైన కథనాలకు రెవెన్యూ యంత్రాంగం కదిలింది.స్థానిక రెవెన్యూ అధికారులు సదరు భూమి వద్దకు చేరుకుని పరిశీలించారు. తహసీల్దార్ ఫర్వీన్ షేక్, ఆర్ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి స్వప్న అట్టి భూమిని సందర్శించారు. కబ్జాకు గురవుతున్న భూమిని స్వాధీనం చేసుకుని అందులో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో ఫర్వీన్ షేక్ ఆర్ఐ శ్రీనివాస్ ను ఆదేశించారు. కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూములను ఆక్రమించి కబ్జాకు దిగుతున్నారని ఆమె అన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరిక చేశారు.

## కన్నుల పండుగగా శ్రీనివాస కళ్యాణం...

**తొలి అక్షరం/హుజురాబాద్:** హుజురాబాద్ మండలం సింగాపురంలోని శ్రీ పద్మాగోదా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజున స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు.హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొని భక్తి శ్రద్దలతో పూజ నిర్వహించడం జరిగినది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మంచి పంటలు పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. భక్తుల గోవింద నామస్మరణలు,వేద పండితుల మంత్ర ఘోషణల మధ్య కల్యాణ మహోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్ర పఠనం, వ్యాఖ్యానం భక్తులను ఆకట్టుకుంది. కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని, ఉత్సవ విగ్రహాలకు, స్వామివారి, అమ్మవారి మూల విరాట్టు విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు చేశారు. వివాహ ఘట్టాలను, మాంగళ్య ధారణ వంటి ఘట్టాలను వివరిస్తూ, ఆద్యంతం ఆకట్టుకునే విధంగా కల్యాణాన్ని నిర్వహించారు. వొడితల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# నన్ను రాజకీయాల్లోకి లాగకండి

## • లైలా హీరో విష్వక్ సేన్ పోస్ట్

'లైలా' ప్రీరిలీజ్ వేడుకలో నటుడు పృథ్వీ చేసిన రాజకీయ వ్యాఖ్యలు నెట్టింట చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. దీనిపై విష్వక్ సేన్, చిత్ర నిర్మాత సాహు గారపాటి ఇప్పటికే క్షమాపణలు చెప్పారు. అయినా 'లైలా'కు వ్యతిరేకంగా ఎక్స్ వేదికగా పోస్టులు మాత్రం ఆగడం లేదు. తాజాగా దీనిపై విష్వక్‌సేన్ మరోసారి స్పందించారు. తనను, తన సినిమాను రాజకీయాల్లోకి లాగొద్దంటూ పోస్ట్ పెట్టారు. ఈ సినిమా పాట పోస్టర్‌లను విష్వక్ సేన్ షేర్ చేశారు. 'నా సినిమాకు సంబంధించిన ప్రతి పోస్టర్.. నా సినిమాకు సంబంధించింది మాత్రమే. సినిమాల పోస్టర్స్, పోస్టులను షేర్ చేసే ప్రతిసారీ రెండుసార్లు ఆలోచించలేను. ఈ ఫొటోలో ఉంది సోనూ మోడల్.. ఫిబ్రవరి 14న మీ ముందుకు వస్తున్నాడు' అని అన్నారు. ఇక ఎక్స్‌లో ట్రెండ్ అవుతోన్న బాయ్‌కాట్ లైలా హ్యాష్‌ట్యాగ్ గురించి మాట్లాడుతూ.. ' నేను ప్రతిసారీ తగ్గను. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో జరిగిన దానికి నిన్న మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పాను. అతిగా ఆలోచించొద్దు. ప్రశాంతంగా ఉండండి. మళ్లీ చెబుతున్నాను.. నేను నటుడిని మాత్రమే. నన్ను, నా సినిమాను రాజకీయాల్లోకి లాగొద్దు' అని విష్వక్‌సేన్ చెప్పారు. విష్వక్‌సేన్ హీరోగా దర్శకుడు రామ్‌నారాయణ్ తెరకెక్కించిన చిత్రమే 'లైలా' ఆకాంక్ష శర్మ హీరోయిన్. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఇటీవల నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో.. తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణ విశేషాలు చెబుతూ 150 మేకల్లో చివరకు 11 మిగిలాయని నటుడు పృథ్వీరాజ్ చెప్పడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ సినిమాని బాయ్‌కాట్ చేయాలంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ మొదలైంది. ఈ హ్యాష్‌ట్యాగ్‌తో ఇప్పటివరకూ లక్షా 50వేలకు పైగా పోస్టులు షేర్ అయ్యాయి.

# దబిడిదిబిడి పాట కొరియోగ్రఫీపై విమర్శలు

## ఇలా వస్తాయని ఊహించలేదంటున్న ఊర్వశి రౌతేలా

'డాకు మహారాజ్'లో అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ తో కలిసి నటించారు బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా. ఇందులో బాలయ్యతో కలిసి ఆమె 'దబిడి దిబిడి' పాటకు డ్యాన్స్ చేశారు. ఈ పాట విడుదలైన సమయంలో కొరియోగ్రఫీపై వచ్చిన కాంట్రవర్సీ గురించి తాజాగా ఊర్వశీ రౌతేలా స్పందించారు. ప్రేక్షకుల నుంచి ఈవిధమైన స్పందన తాను అస్సలు ఊహించలేదని అన్నారు. ఆ పాట, అందులోని స్టెప్పులను ప్రేక్షకులు ఆదరిస్తారనుకున్నానని ఆమె చెప్పారు. కానీ, ఈవిధంగా మాట్లాడతారని తాను అస్సలు అనుకోలేదని తెలిపారు. 'రిహార్సల్స్ అంతా ప్రశాంతంగా జరిగింది. అన్ని పాటలకు ఏవిధంగా కొరియోగ్రఫీ ఉంటుందో అదేవిధంగా ఈ పాటకూ చేశాం. శేఖర్ మాస్టర్ ఈ పాటకు డ్యాన్స్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పటికే నాలుగుసార్లు ఆయనతో కలిసి వర్క్ చేశాను. ఆయన స్టెప్పులు చెప్పినప్పుడు నాకు ఏమాత్రం విభిన్నంగా లేదా అభ్యంతరకరంగా అనిపించలేదు. సాధారణమైన స్టెప్పుల మాదిరిగానే భావించా. కానీ, పాట విడుదలయ్యాక సోషల్‌మీడియాలో వచ్చిన విమర్శలు చూసి షాకయ్యా. కొరియోగ్రఫీని ప్రేక్షకులు తప్పుపట్టడానికి కారణం ఏమిటో అంచనా వేయడానికి కూడా సమయం లేకపోయింది. అంతా సడెన్‌గా జరిగిపోయింది. రిహార్సల్స్ చేస్తున్నప్పుడు ఇలాంటి విమర్శలు వస్తాయని మేము అస్సలు ఊహించలేదు. రిహార్సల్స్ క్లిప్స్ విడుదల చేసినప్పుడు ఎలాంటి విమర్శలు రాలేదు' అని ఊర్వశీ రౌతేలా తెలిపారు. ఏదేమైనా సోషల్‌మీడియా వేదికగా కొంతమంది కావాలని చేసే వ్యాఖ్యలను తాను పట్టించుకోనని అన్నారు. వివరణాత్మక విమర్శలను తాను స్వాగతిస్తానని చెప్పారు. బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే 'డాకు మహారాజ్'. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఇది విడుదలైంది. ప్రజ్ఞా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, బాబీ దేవోల్ కీలక పాత్రల్లో నటించారు. ఊర్వశీ రౌతేలా అతిథి పాత్ర పోషించారు. తమన్ స్వరాలు అందించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఇది నిర్మితమైంది. సుమారు రూ.100 కోట్లకు పైగా ఇది వసూలు చేసినట్లు అంచనా.





# మళ్లీ రాజకీయాల్లోకి వచ్చే ఛాన్స్ లేదు: చిరంజీవి

ఇటీవల మెగాస్టార్ చిరంజీవి తరచూ రాజకీయ వేదికలపై కనిపిస్తున్నారు. ప్రధాని మోదీతో వీడియో కాన్ఫరెన్స్‌లో తదితర విషయాల్లో చిరంజీవి చురుగ్గా ఉండడంతో మళ్లీ ఆయన రాజకీయం వైపు అడుగేస్తారేమో అనుమానం వ్యక్తమవుతున్న తరుణంలో చిరంజీవి స్పందించారు. ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు. అనుమానాలకు ఫుల్‌స్టాప్ పెట్టారు. జీవితాంతం కళామతల్లి సేవలోనే ఉంటానని చిరంజీవి స్పష్టం చేశారు. సినీరంగానికి సేవలు, ఇతర సేవా కార్యక్రమాల కోసమే రాజకీయ పెద్దలను కలుస్తున్నానని ఆయన చెప్పారు. అంతకు మించి ఏమీ లేదన్నారు. రాజకీయంగా తాను అనుకున్న లక్ష్యాలు, సేవలు నెరవేర్చేందుకు తమ్ముడు పవన్ కల్యాణ్ ఉన్నాడని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన 'బ్రహ్మ ఆనందం' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చిరంజీవి అతిథిగా హాజరై ఈ వ్యాఖ్యలు చేశారు. 'జీవితాంతం రాజకీయాలకు దూరంగా ఉంటూ సినిమాలకు అతి దగ్గరగా ఉంటా. 'పెద్ద పెద్ద వారిని కలుస్తున్నాడు. ఏంటీ? అటువైపు ఏమైనా వెళ్తాడా?' అని కొందరు సందేహపడుతున్నారు. అలాంటి డౌట్స్ పెట్టుకోవద్దు. కళామతల్లి సేవలోనే ఉంటాను' అని అన్నారు. బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ తాత మనవళ్లుగా నటించిన చిత్రం 'బ్రహ్మ ఆనందం' . ప్రియ వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్, వెన్నెల కిశోర్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.




# ఛావా ప్రీరిలీజ్ వేడుకల్లో రష్మిక







## అల్లు అర్జున్‌తో నా ఎనర్జీ సరిపోతుందని వ్యాఖ్య

ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతోంది రష్మిక. తెలుగుతో పాటు బాలీవుడ్‌లోనూ సినిమాలను చేస్తూ తీరిక లేకుండా గడుపుతోంది. విక్కీ కౌశల్ కీలక పాత్రలో లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో రూపొందిన హిస్టారికల్ ఎపిక్ యాక్షన్ ఫిల్మ్ 'ఛావా' రష్మిక కథానాయిక. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా రష్మిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇటీవల కాలంలో ఆమెతో కలిసి నటించిన హీరోల గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'గొప్ప కథల్లో భాగమవడం నాకెంతో ఇష్టం. ఆ సినిమాను ప్రేక్షకులు చూసి, దాని గురించి మాట్లాడుతుంటే, మరింత సంతోషంగా ఉంటుంది. అలాంటి కథల్లోనే నటించాలనుకుంటా. నేను తెరపై కనిపించినంతసేపు ప్రేక్షకుల దృష్టి నాపై ఉండేలా చేయగలను. అదే సమయంలో ఆ సన్నివేశంలో ఎవరు నటిస్తున్నారన్న విషయాన్ని పట్టించుకోను' అని చెప్పుకొచ్చింది. తన సహ నటుల గురించి మాట్లాడుతూ వారిపై ప్రశంసలు కురిపించింది. విక్కీ కౌశల్, అల్లు అర్జున్, రణ్‌బీర్ కపూర్‌లతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషంగా అనిపించిందని తెలిపింది. 'ఇటీవల నేను చేసిన సినిమాల్లోని కో-స్టార్స్ అందరూ ఎంతో మంచి వ్యక్తులు. స్నేహభావంతో, ఎదుటివారికి ఇబ్బంది కలగకుండా వ్యవహరిస్తారు. ముఖ్యంగా అల్లు అర్జున్ సర్‌తో నా ఎనర్జీ పర్‌ఫెక్ట్‌గా మ్యాచ్ అవుతుంది. ఆయనతో నటించడం ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఇక రణ్‌బీర్‌కు నాకూ నాన్సెన్స్ నచ్చదు. కేవలం పాత్రల గురించి తప్ప ఇతర విషయాలేవీ మాట్లాడుకోం. అంతా ప్రొఫెషనల్‌గా ఉంటాం. చివరిగా విక్కీ కౌశల్ అద్భుతమైన వ్యక్తి. ఇలాంటి వారు చాలా అరుదుగా ఉంటారు. వాళ్లతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది' అంటూ తెలిపింది రష్మిక. మరోవైపు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో 'ది గర్ల్‌ఫ్రెండ్', సల్మాన్‌ఖాన్-మురుగదాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'సికిందర్', అలాగే ధనుష్-శేఖర్ కమ్ముల ఫిల్మ్ 'కుబేర' చిత్రాల్లో రష్మిక నటిస్తోంది.